ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

గురువారం, 22 ఆగస్టు 2024 www.prajaaswaramdaily.com 2 PM

తప్పించుకునేందుకు

కోతలొద్దు..

రుణమాఫీ నుంచి తప్పించుకునేందుకు సర్కారు ప్రయత్నం

చేవెళ్ల ధర్నాలో కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 22 (ప్రజాస్వరం): రైతు రుణమాఫీ నుంచి సర్కార్ తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. చేవెళ్లలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలంటూ చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ యహంలో రియల్ ఎస్టేట్ ఆగమైతుందని అన్నారు. ఎన్నికల ముందుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఒక్క సంతకంతో డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని తెలిపారు. రుణమాఫీ అంటూ అనేక దేవుళ్లపై సీఎం రేవంత్ ఒట్టు పెట్టారని.. ఇప్పుడు రుణమాఫీ చేయకుండా దైవ ద్రోహానికి పాల్పడ్డారని ఆరోపించారు. అసెంబ్లీలో గట్టిగా అడిగితే మమ్మల్నే తిరిగి దబాయించారని అన్నారు. నిండు సభలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కంటతడి పెట్టించారని ఫైర్ అయ్యారు. రుణమాఫీ, హామీలపై సమాధానం చెప్పే దమ్ము రేవంత్ రెడ్డికి లేదని కేటీఆర్ విమర్శించారు.

ఈడీ ఆఫీసు ఎదుట

కాంగ్రెస్ ధర్నా

అదానీ వ్యవహారంపై జేపీసీ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల హాజరు

తొలుత గన్ పార్కు వద్ద సమావేశం

ఈడీ కార్యాలయం వరకు ర్యాలీ

పాల్గొన్న దీపాదాస్ మున్షి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల చైర్మన్లు

హైదరాబాద్, ఆగస్టు 22 (ప్రజాస్వరం): అదానీ వ్యవహారంపై జేపీసీ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ఈడీ కార్యాలయాల ముందు ఆందోళనల్లో భాగంగా గురువారం పీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఈడీ కార్యాలయం వద్ద తెలంగాణ కాంగ్రెస్ నేతలు నిరసన చేపట్టారు. తొలుత గన్ పార్కు వద్ద సమావేశమైన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అక్కడి నుంచి ఈడీ కార్యాలయానికి ర్యాలీగా వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షి, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల చైర్మన్లు, నాయకులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. అదానీ వ్యవహారంపై జేపీసీ దర్యాప్తు చేపట్టాలని ఆందోళన చేపట్టారు. హిండెన్ బర్గ్ ఆరోపణల నేపథ్యంలో సెబీ నిబంధనలు ఉల్లంఘించిన సెబీ చీఫ్ మాధబీ పురీ బచ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదానీ సంస్థలపైనా ఆరోపణలపై జేపీసీ విచారణకు ఆదేశించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రైతు రుణ మాఫీపై

శ్వేతపత్రం విడుదల చేయాలి

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు

యాదగిరిగుట్ట, ఆగస్టు 22 (ప్రజాస్వరం): రైతు రుణ మాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట పాత టూరిజం హోటల్ లో హరీష్ రావు మాట్లాడుతూ.. అక్రమ కేసులతో రైతులను వేధిస్తున్నారని మండిపడ్డారు. రైతుల రుణం మాఫీ చేయకుండా రైతులతో రణం చేస్తున్నారు సీఎం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివర రైతుకు రుణ మాఫీ జరిగేంతవరకు రైతులకు అండగా ఉంటామన్నారు. పోలీసులు కూడా నట్టానికి లోయిడీ పనిచేయాలన్నారు. ఆరు గ్యారంటీ లతో తొంభై ఎన్నికల్లో... రైతు రుణ మాఫీ పేరుతో పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగారు సీఎం అన్నారు. సాంపం రేవంత్ రెడ్డి చేస్తే, దేవుడు ప్రజలను శిక్షించవద్దని శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని వేడుకున్నం అన్నారు. రేవంత్ రెడ్డి దైవ ద్రోహానికి పాల్పడ్డారని తెలిపారు. సీఎం ఒకలా, మంత్రులు మరోలా రుణమాఫీపై ప్రకటనలు చేయడం వాళ్ళ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. రైతు రుణ మాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు క్రమపణ చెప్పాలి... దేవుళ్ళ దగ్గర ప్రయత్నం చేసుకోవాలన్నారు. అన్ని రకాల వడ్లకు బోనస్, రైతు భరోసా వచ్చేంత వరకు.. రైతు రుణమాఫీ పూర్తి అయ్యే వరకు మా పోరాటం ఆగదన్నారు. 2 లక్షలకంటే ఎక్కువ రుణం ఉన్న రైతులకు బేషరతుగా 2 లక్షలు చెల్లించాలన్నారు. సీఎం ప్రమాణం చేసిన అన్ని ఆలయాలకు, చర్చలకు వెళ్తామన్నారు. అనంతరం అక్కడి నుంచి ఆలేరు బయలుదేరారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల మీద ఒట్టు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసేందుకు బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరులో నిర్వహించనున్న ధర్నాలో ఆయన పాల్గొంటారు.

మురికికాలువలో చిన్నారి..

12 గంటల తరువాత మృతదేహం లభ్యం

నిజామాబాద్, ఆగస్టు 22 (ప్రజాస్వరం) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆనందనగర్ మురికి కాల్వలో గల్లంతైన బాలిక కథ విషాదంతమైంది. బుధవారం సాయంత్రం లైనేజీలో గల్లంతైన చిన్నారి మృతదేహం గురువారం ఉదయం లభ్యమైంది. పన్నెండు గంటల తర్వాత మృతదేహాన్ని మున్సిపల్, అగ్నిమాపక సిబ్బంది గుర్తించారు. చిన్నారి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మహారాష్ట్రకు చెందిన దంపతులు గత కొంతకాలంగా నగరంలోని ఆనందనగర్ లో నివాసం ఉంటున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు. వీరి చిన్న కూతురు బుధవారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటోంది. కొంతసేపటికి చిన్నారి కనిపించకుండా పోయింది. అమ్మమ్మ చెల్లెలు ఎక్కడుంటుందని ఆ చిన్నారి మనవడిని అడగా.. మురుగు కాలువ వద్ద ఆడుకుంటోందని చెప్పాడు. అక్కడికి వెళ్లి చూడగా బాలిక కనిపించలేదు. అప్పుడు కాల్వలో మనవరాలు పడిపోయిందని పెద్దగా కేకలు వేసింది. కేకలు విన్న స్థానికులు అక్కడికి చేరుకుని మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. మున్సిపల్ కమిషనర్ మకరందు, అగ్నిమాపక స్టేషన్ అధికారి నర్సింహారావు సంఘటనా స్థలానికి చేరుకుని సిబ్బందితో కాల్వలో చిన్నారి కోసం పొక్లెయినర్ సహాయంతో వెతకడం మొదలుపెట్టారు. దాదాపు 12 గంటల తర్వాత ఎట్టకేలకు ఈ ఉదయం మున్సిపల్ సిబ్బంది అతికష్టమ్మీద చిన్నారి మృతదేహాన్ని వెలికితీశారు.

మహిళా జర్నలిస్టులకే రక్షణ లేకపోతే ఎలా?

మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్, ఆగస్టు 22 : రైతు రుణమాఫీ అసలు వాస్తవాలను ప్రజలకు చూపించేందుకు కొండారెడ్డిపల్లి వెళ్లిన మహిళా జర్నలిస్టులు సరితా, విజయారెడ్డిపై సీఎం అనుచరులు దాడి చేశారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఇందిరమ్మ పాలనగా పోలులు కొట్టే ఈ కాంగ్రెస్ పాలనలో మహిళా జర్నలిస్టులకే రక్షణ లేకపోతే ఎలా ? అని ప్రశ్నించారు. రుణమాఫీ సరిగా జరిగి ఉంటే.. సీఎంకు అంత భయమెందుకని ఎక్స్ వేదికగా తాజాగా ట్వీట్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. వెంటనే కాంగ్రెస్ గుండాలపైన కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని డీజీపీకి ట్యాగ్ చేశారు. మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడిపై వెంటనే మహిళా కమిషన్ కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత

ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స

న్యూఢిల్లీ, ఆగస్టు 22 (ప్రజాస్వరం): ఎమ్మెల్సీ కవిత మరోసారి అస్వస్థతకు గురయ్యారు. వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న కవితను అధికారులు వెంటనే ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ కవితకు చికిత్స అందిస్తున్నారు. కవిత గైనిక్ సమస్య, వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నారని వైద్యులు తెలిపారు. ఆమెకు వైద్యం అందిస్తున్నామని అన్నారు. ఎటువంటి ప్రమాదం లేదని జైలు అధికారులు తెలిపారు. కాగా.. ఇదేవల కవిత అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. ఆమె తీవ్ర జ్వరం .నీరసంతో బాధపడ్డారు. కవిత కళ్ళ తిరిగి పడిపోవడంతో వెంటనే అస్పత్రికి తరలించి చికిత్స అందించారు. కోలుకున్న తర్వాత కవితను మళ్లీ తీహార్ జైలుకు తరలించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో మనీలాండరింగ్ నేరారోపణలతో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కవిత దాదాపు 5 నెలలగా జైలులో ఉన్నారు. కవితపై సీబీఐ, ఈడీలు వేర్వేరు కేసులు నమోదు చేశాయి. మరోవైపు అనారోగ్యం కారణంగా ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్ పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఆగస్ట్ 27 కు సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ వాయిదా వేసింది. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను మార్చి 15న హైదరాబాద్ లో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్ట్ చేసి, మార్చి 16న ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా.. కోర్టు అనుమతితో కవితను ఈడీ కస్టడీలోకి తీసుకున్న సంగతి తెలిసిందే.